
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 11 | మార్చి | 2026 | పేజీలు : 4

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు.ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి,ఈ.వి.ఎం.,వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును

మిగతా 2 లో...



# మార్చి 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం

- శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సీఎస్

**నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు,ఫైల్ క్లియరెన్స్,మార్చి 12న సర్పంచ్,కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో

మిగతా 2 లో...

# మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలి : మట్టా



**జాతీయ మహిళా దినోత్సవ వేడుక లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

**కల్లూరు మార్చి 10: ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం ఆర్యవైశ్య కళ్యాణ మండపం మంగళవారం జాతీయ మహిళా దినోత్సవ వేడుక ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు దాసపాటి సంధ్యా రాణి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. కుటుంబాల అభివృద్ధి లోను సమాజ అభివృద్ధిలో మహిళల యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తుందని అన్నారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో

మిగతా 2 లో...

# నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా



**కల్లూరు మార్చి 10 ప్రజాజ్యోతి** కల్లూరు మున్సిపల్ నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధికారుల సమక్షంలో పరిశీలించారు. కల్లూరు ఎన్ఎస్పి కెనాల్ ప్రక్కన ఉన్న పాత డంపింగ్ యార్డ్ కాలుష్య సమస్యతో రెండు, మూడు, 16, 17 వార్డుల మధ్యలో డంపింగ్ యార్డ్ పరిసరాల ప్రజలకు పెద్ద సమస్యగా ఏర్పడటంతో ప్రజా అభిప్రాయం మేరకు శాశ్వత పరిష్కారానికి కల్లూరు మున్సిపల్ పరిధిలోని మొద్దుల చెరువు సమీపంలో రెండు ఎకరాలు ప్రభుత్వ స్థలాన్ని అధికారులు గుర్తించి నూతన డంపింగ్

మిగతా 2 లో...

# గాలికుంటు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం



**మధిర ప్రజా జ్యోతి** జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట గ్రామం నందు అన్ని పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు మధిర పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ పండరి బాబు అసిస్టెంట్ డైరెక్టర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉమా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించినారు .ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత రామనాథం మాట్లాడుతూ

మిగతా 2 లో...

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



(మొదటి పేజీ తరువాయి... )

ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు.ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏ ఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ఎం. కిషోర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలి మట్టా



(మొదటి పేజీ తరువాయి... )

దివ్యాంగులకు వీల్ చైర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి, ఏఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, ఖమ్మం ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, మహిళ అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి, సి డి పి ఓ నిర్మల జ్యోతి, ఎం ఈ ఓ పి. నివేదిత, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గాలికుంటు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..

(మొదటి పేజీ తరువాయి... )

రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారి సహాయంతో ప్రతి ఆరు నెలలకు చేపడుతున్న గాలికుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశుసంపదను సంరక్షించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు మరియు పశు వైద్యులు మాట్లాడుతూ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు మండలంలో ఈనెల 10వ తారీఖు నుండి ఏప్రిల్ 9వ తారీకు వరకు అన్నిగ్రామాలలో ప్రతి నాలుగు నెలలు నిండిన పశువులకు సిబ్బంది తో టీకాలు వేయించాలని టీకాలు వేయించిన పశువుల ఆధార్ నెంబర్ గుర్తింపు ట్యాగ్ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని టీకాలు వేయించిన తర్వాత ఫోన్లో ఓటీపీ ద్వారా నమోదు చేయించి సహకరించగలరని కోరినారు గాలికుంటు వ్యాధి అంటువ్యాధి వైరస్ వలన సోకుతుంది ఈ వ్యాధి వలన మరణశాతం తక్కువ అయినప్పటికీ పశువులలో ఉత్పాతకశక్తి పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కుంటు పడుతుంది ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల కంటే సంకరజాతి పశులలో ఎక్కువగా వస్తుంది. ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుంది ఈ వ్యాధి లక్షణాలు శరీర ఉష్ణోగ్రత పెరిగి, నీరసించి, నోరు గిట్టల మధ్య బొబ్బలు, ఏర్పడి చితికి పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన పశువులను మేత నీరు తీసుకోవు నోటి నుండి చొంగ కారుతూ పాల దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టం చేకూరుస్తుంది కావున రైతు తన పశువులకు టీకాలు వేయించాలని కోరినారు. ఈ పశు వైద్య శిబిరం నందు మండల పశు వైద్య సిబ్బంది లక్ష్మణరావు శశిరేఖ విఎల్ఓ కొండలరావు జివివో కిరణ్ జెవివో జనతరాణి విఏ యాస్మిన్ విఏ సహాయ సిబ్బంది జానీబీ కరీమాన్ సాయి చంద్రిక, అరుణ్ వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు ఐవి కృష్ణ వలరాజు సురేష్, మురళి బోసు గోవిందు పుల్లారావు అప్పారావు, మరియు రైతులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పరీక్ష పరికరాలు పంపిణీ

- **చంద్రు ఫౌండేషన్.**




**కారేపల్లి, మార్చి 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని, కోమట్లగూడెం, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, గేటకారేపల్లి, పేరేపల్లి, మూలపోచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చంద్రు ఫౌండేషన్ స్థాపకులు భూక్య వీరన్న సూర్య తండా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు ఆయన ఉపాధ్యాయులపై ఉన్న ప్రేమతో ప్రతి ఒక్కరూ చదవాలి ఎదగాలి అనే ధ్యేయంతో మంగళవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్స్,పెన్సిళ్ళను,స్కేల్, జ్యామెటరీ బాక్స్ లను వితరణ చేశారు. ఈ విద్య సంవత్సరము ఇప్పటి వరకు మొత్తం 250మందికి ఎగ్జామ్స్ మెటీరియల్ ఇవ్వడం జరిగింది.. ఈ పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి, పాఠశాలకు తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకి, దేశానికి మంచి పేరుని తీసుకొని రావాలని, ఉన్నత శిఖరాలను అధిరోదించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడినటువంటి పేద విద్యార్థులకు చదువు కోసం మా ఫౌండేషన్ ద్వారా వారికి భవిష్యత్తులో ఆర్థిక సహాయాన్ని అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరుపల్లి గ్రామ సర్పంచ్ బానోతు పద్మావతి , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారదా , జాన్సీ సౌజన్య , శ్రీ జయరాజు , లక్ష్మి ఆనంద్ పాఠశాల సిబ్బంది, చంద్రు ఫౌండేషన్ సభ్యులు రవి, రమేష్, భాను శ్రీ CEO, వినోద్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు .

## నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా




(మొదటి పేజీ తరువాయి... )

యార్డ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, ఖమ్మం ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలేజీకి కంప్యూటర్ అందజేసిన పరసా దంపతులు





**కారేపల్లి, మార్చి 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పరసా పట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతులు20 వేల రూపాయలు విలువ చేసే కంప్యూటర్ను ప్రిన్సిపాల్ ఎన్. విజయ కుమారికి వితరణగా అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మల్లాది సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాది కార్తీక్ , విజయలక్ష్మిల సహకారం తో ఈ కంప్యూటర్ అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పర్స దంపతులను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ జీవితంలో విద్య ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఎంతోమంది విద్యార్థులకు తమ ట్రస్ట్ తరఫున ఆర్థిక సహాయం అందజేయటం సంతోషంగా ఉందన్నారు. తమ వంతు సహకారం కాలేజీకి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఒక మంచి భవిష్యత్తు లక్ష్యాన్ని ఎంచుకొని జీవితంలో ఉన్నత స్థానం పొందాలని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి... )

సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు.క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు.మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి,వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు,ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం,మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున,దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు.శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటారాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు,పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపీఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు,మునిసిపల్ కమీషనర్ లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ రాము జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి మార్చి10 (ప్రజా జ్యోతి)**పట్టణంలోని మున్సిపాలిటీలోని 20 వార్డుకు చెందిన బిఆర్ఎస్ నుండి గెలుపొందిన నాయకుడు బెల్లంకొండ రాము జన్మదిన వేడుకలను సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపుడి మహేష్,మల్లూరు అంకమ్మ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రాముకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని, ఆ దేవుడు మంచి ఆరోగ్యాన్ని,అష్టైశ్వర్యాలను అందించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమామహేశ్వరరావు, అద్దంకి అనిల్, మరికంటి శ్రీనివాసరావు, అహ్మద్ ఖాన్ జాన్ పాషా తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ ల గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్న అధికారులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో తమ గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి అధికారులు సహకరించకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ బుచ్చిరెడ్డిపాలెం,గుంటుపల్లి గోపవరం, నరసింహాపురం, రాజుపాలెం, రామాపురం సర్పంచులు మంగళవారం ఎంపీడీఓ కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ మండలంలో ఇటీవల అన్ని గ్రామ పంచాయతీలతో పాటు తమ గ్రామ పంచాయతీలకు కూడా ఎన్ఆర్ఈజీఎస్ నుండి సీసీ రోడ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరయ్యాయని, ఇతర గ్రామపంచాయతీల్లో సర్పంచులు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, కానీ బిఆర్ఎస్ సర్పంచులు గెలిచిన ఐదు గ్రామపంచాయతీల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడానికి సంబంధిత అధికారులు అడ్డంకులు సృష్టిస్తు అభివృద్ధి పనులను ఆపమని చెప్తున్నారన్నారు.తాము ఒక ప్రజా ప్రతినిధిగా సంబంధిత అధికారులైన డిఈ, ఏఈలకు ఫోన్ చేస్తే కనీసం సమాధానం చెప్పే పరిస్థితి కూడా లేదన్నారు. అంతేకాకుండా మీరు సిసి రోడ్లు పోసిన యెడల మీకు ఎంబి రికార్డులు కూడా చేయమని ఉన్నతాధికారులు బెదిరిస్తున్నారనీ వారు ఎంపీడీవో కి లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేశారు .ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఇనపనూరి లాలయ్య నరసింహపురం సర్పంచ్ శీలం రామకోటిరెడ్డి రాజుపాలెం సర్పంచ్ గురజాల మరియమ్మ రామాపురం సర్పంచ్ కొల్లు లక్ష్మి గుంటుపల్లి గోపవరం సర్పంచ్ వేల్పుల బెంజిమెన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల గ్రంధాలయం ప్రారంభం

- కార్టూనిస్ట్ పి.శంకర్ పుస్తకాలు అందజేత.



**నేలకొండపల్లి, మార్చి 10 ప్రజా జ్యోతి:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంధాలయం ను మంగళ వారం ప్రారంభించారు. నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి 1989 నాటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సేకరించిన రూ.1.70 లక్షలతో భక్తరామదాసు స్మారక గ్రంధాలయం ను ఏర్పాటు చేశారు. ఈ గ్రంధాలయంలో మొత్తం 2500 పుస్తకాలను సిద్ధంగా ఉంచారు. రిటైర్డ్ అసిస్టెంట్ కలెక్టర్ గండికోట భాస్కర్, పూర్వ విద్యార్థులు కలిసి అట్టహసంగా ప్రారంభించారు. కార్టూనిస్ట్ పి.శంకర్ సతీమణి జీ. మంగ స్థానిక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని కావటంతో ఆయన పెద్ద మొత్తంలో పుస్తకాలను అందించారు. ఈ మేరకు ఆయన సతీమణి . చేతుల మీదుగా నిర్వహాకులకు అందించారు. జాతీయ నాయకులు చిత్రాలను తను గీసిన చిత్ర పటాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మాట్లాడారు....పూర్వ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులకు అవసరమైన గ్రంధాలయం ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. వీరి స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు కూడ సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, సర్పంచ్ వెంకటలక్ష్మి. వార్డు సభ్యుడు వంగవీటి పవన్, పూర్వ విద్యార్థులు రేలా నరసింహారెడ్డి, పుల్లారావు. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి...





- 8వ డివిజన్ కౌన్సిలర్ సంఘాని సుశీల..

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఏదులాపురం మున్సిపాలిటీ ఎనిమిదవ డివిజన్ మున్సిపల్ కౌన్సిలర్ సుశీల, మున్సిపల్ కమిషనర్ మున్వర్ ఆలీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజలకు అందిస్తుందని, 99 రోజుల్లో పట్టణా లు పల్లెలు సుందరంగా తీర్చబడుతుందని, పారిశుద్ధ్యం పరిశుభ్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, డ్రైనేజీలు, పరిశుభ్రత, స్థలాలు క్లీన్ చేయడం, మున్సిపాలిటీ ప్రజలకు కావలసిన ఏర్పాటు చేయడం, వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రజలు, పట్టణ ప్రజలందరూ సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీనివాస్, మధు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## మిలియన్ మార్చ్ లో కారేపల్లి ఉద్యమ కళాకారులు



**కారేపల్లి, మార్చి 10, ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రజలు కన్న కలలు నెరవేరాలని మా నీళ్లు, మా నిధులు, మా ఉద్యోగాలు మాకే కావాలంటూ తెలంగాణ ప్రజల ఆశయ సాధన కోసం ఎంతోమంది తెలంగాణ ప్రజలు అమరులైన సంగతి విధితమే, ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితమే ద్వారానే తెలంగాణ ను సాధించుకున్నాం దానిలో భాగంగా మంగళవారం హైదరాబాదులోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణఉద్యమకారులు, కళాకారులు వందలాదిగా తరలివచ్చి మిలియన్ మార్చ్ ని విజయవంతం చేశారు . తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి ఆధ్వర్యంలో నిర్వర్తించిన ఈ యొక్క కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీదయాకర్ రావు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందన్న దృశ్యం విధితమే ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏవైతే హామీలు ఇచ్చాడో ఆ హామీలను తప్పక నెరవేరుస్తామని ఈ విషయంలో ప్రత్యేక కమిటీని త్వరలో ప్రకటిస్తామని తద్వారా ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫక్రుద్దీన్, ఉత్తమ కళాకారుడు అవార్డు గ్రహీత సామాజిక కార్యకర్త ఆదర్లశంకర్, భూక్య చందు నాయకులను ప్రొఫెసర్ కోదండరాం శాలువాలు కప్పి సన్మానించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

**కల్లూరు మార్చి 10 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ నేపథ్యంలో భాగంగా మంగళవారం కల్లూరు మున్సిపల్ సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ తొలిసారిగా పాల్గొన్నారు. చైర్మన్ మోహన్ నాయక్ నేతృత్వంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం తో ఆహ్వానించారు. కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రధాన అంశాలు పారిశుధ్య పనుల పరిసరాల పరిశుభ్రత అంతర్గత రోడ్లు నిర్మాణం త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థల గురించి తాసిల్దార్ ఎంపీడీఓ, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ కోటేశ్వరి, మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు తో సమావేశం అయి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో కల్లూరు మున్సిపాలిటీలో నూతన మున్సిపాలిటీ భవనము ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది అని తెలిపారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులో ప్రజల సమస్యలు పరిష్కరిస్తాము అని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపాలిటీకి వెన్ను గా ఉండి కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు జీతాలు వెంటనే విడుదల చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, వార్డు కౌన్సిలర్స్ ఉబ్బన రాంబాబు, పెద్ద బోయిన నరసింహారావు కిష్టం శెట్టి లక్ష్మి ఖమ్మంపాటి రాధా, కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మున్సిపాలిటీ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు....

## పంచాంగాల బహుకరణ.



**కారేపల్లి, మార్చి 10, ప్రజా జ్యోతి:** కారేపల్లి,కామేపల్లి,గార్ల , రఘునాధపాలెం మండలాల పురోహితులకు సింగరేణి మండల కేంద్రం కారేపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి పంచాంగాలను బహుకరించారు. కారేపల్లి శివాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస్ శర్మ కు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందించారు.ఈ సందర్భంగా కొత్తలంక కైలాష్ శర్మ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పురోహితులకు సురేందర్ రెడ్డి పంచాంగాలను బహుకరించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకట సురేష్ శర్మ,కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ వర్మ ,తుంగతుర్తి రామకృష్ణ శర్మ, రామరాజు ఉదయ్

## ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం అర్క రెనాల్ట్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 12న గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా కోర్టు ప్రక్కన గల అర్క రెనాల్ట్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్క రెనాల్ట్, ఖమ్మంలో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్, సేల్స్ టీం లీడర్స్,యూజ్డ్ కార్ ఎవల్యూటర్స్ ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ,మెకానికల్ డిప్లొమా, బి.టెక్ మెకానికల్ అర్హత గల వారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని, ఇన్సెంటివ్స్ ఉంటాయని తెలిపారు.మొత్తం 35 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం,సత్తుపల్లి, మధిర ప్రాంతాల్లో ఉంటాయని,ఆసక్తి అర్హత గల 22 నుండి 33 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు వేంటనే తగ్గించాలి



**నేలకొండపల్లి, మార్చి 10 ప్రజా జ్యోతి:** పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే విధంగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కర్నాటి నగర్ లో మంగళవారం ఖాళీ గ్యాస్ సిలిండర్ లతో నిరసన కార్యక్రమాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపే విధంగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచిందన్నారు. వాణిజ్య వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను రూ.115 పెంచడం వల్ల హోటల్ రెస్టారెంట్లో ఆహార పదార్థాలు ధరలు పెరిగి ప్రజలపై అదనపు భారం పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అలాగే గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను రూ.60 పెంచడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఈ విధంగా ధరలు పెరగడం వల్ల అన్ని వస్తువుల ధరలపై ప్రభావం పడుతుందని, ప్రజలు కొనలేని పరిస్థితి దేశాన్ని నెట్టివేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యం వాదానికి లొంగి దేశ స్వతంత్ర విధానాలను భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తుంది న్నారు. భారతదేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రపంచ శాంతిని కాపాడే విధంగా అలీన విధానాన్ని అమలు చేసి యుద్ధాలు ఆపేందుకు కృషి చేయాలని కోరారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మహిళా సంఘం నాయకురాలు మారిశెట్టి విజయ దుర్గ, బడుగు రాజేశ్వరి,కట్టేకొల ఉషా, బడుగు మాధవరావు,గుడిమెట్ల శ్రీనివాస్ రావు, ఎచ్చెర్ల గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల వేతనాలు సకాలంలో అందించాలని మెడికల్ ఆఫీసర్ గారికి వినతిపత్రం



**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి మండలంలోని ఆశ వర్కర్లకు సకాలంలో వేతనాలు అందించాలని సిఐటియు మండల కార్య దర్శి బాదావత్ శ్రీను పేర్కొన్నారు. ఆశ వర్కర్ల అవస్థలు పడుతున్నారని మరియు ప్రభుత్వ అధికారులు ఆశ వర్కర్లు చేస్తున్న పనిని గుర్తించాలని ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి రావలసిన వేతనాలన్నీ ప్రతినెల ఒకటో తేదీ నాటికి అందించాలని వారిపై పని భారాన్ని తగ్గించాలని వారు కోరారు . ఈ సందర్భంగా కామేపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు కుర్రా నీలా మండల కమిటీ సభ్యురాలు చీమల పుష్ప మణి రాంబాయి జ్యోతి కలమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మాటూరు ప్రతిభా విద్యార్థులకు నగదు పురస్కారాలు

- ముఖ్యఅతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణ శ్రీ






**మధిర ప్రజాజ్యోతి** ప్రఖ్యాత ఇంజనీర్ కీర్తిశేషులు మాటూరు గోపాలరావు మేనల్లుళ్ళు మధిర టీవీఎం పూర్వ విద్యార్థులైన గడ్డమణుగు హనుమంతరావు (లేటు), గడ్డమణుగు సత్యనారాయణరావు (జివిఎస్ రావు) గడ్డమణుగు వెంకటరమణారావులు, తమ తల్లిదండ్రులైన గడ్డమణుగు నరసింహారావు, కమలమ్మల జ్ఞాపకార్థం మాటూరు ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న వేముల సిరిచందన, ముదిగొండ తేజశ్రీ, శీలం విష్ణుప్రియ, చిలువేరు జయశ్రీ, మేడిశెట్టి భవానిలకు నగదు బహుమతులు అందించడం జరిగిందని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రిటైర్డ్ ఎంపీడీవో, మధిర టీవీఎం పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషి అభివృద్ధికి విద్య పునాది అని, విద్యతోనే సంస్కారం అలవడుతుందని, తన సంపాదనపై తాను జీవించడమే కాకుండా సమాజానికి సేవచేసే అవకాశం దొరుకుతుందని తద్వారా సమాజంలో తగిన గుర్తింపు దొరుకుతుందని, విద్య పట్ల ఏమాత్రం అశ్రద్ధ తగదని ఉద్బోధించారు. అనివార్య కారణాల వలన ఈ కార్యక్రమంకు హాజరు కాలేకపోయిన జి ఎస్ రావు దంపతులు చరవాణి వీడియో కాల్ ద్వారా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి ఆనందం వ్యక్తం చేసి, వారిని చక్కగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. తదుపరి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న చిన్నారులు కష్టపడి చదివి పాఠశాలకు మీ తల్లీతండ్రులకు మంచిపేరు తీసుకొని రావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జి ఎస్ రావు, అరుణ దంపతులు అందించిన క్యాష్ అవార్డ్స్ 10వేల రూపాయలు మెరిట్ విద్యార్థులకు అందించడం జరిగింది. అదేవిధంగా కీ.శే.మాటూరు గోపాలరావు రచించిన నాగార్జున సాగర్ అనే ఆంగ్ల పుస్తకాన్ని పాఠశాల గ్రంథాలయానికి అందించడం జరిగింది. ప్రముఖ నవలా రచయిత ఎర్రంశెట్టి సాయి, రమాదేవి దంపతులు 40 జామెంట్రీ బాక్స్ లను 8వ తరగతి విద్యార్థులకు అందించడంతో పాటు, జి ఎస్ రావు,అరుణ దంపతులు పంపించిన మిఠాయిలను పాఠశాల విద్యార్థులందరికీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాధవరపు నాగేశ్వరరావు పాఠశాల విద్యార్థులందరికి 100 పెన్నులు, పాఠశాల గ్రంథాలయానికి పూర్వ విద్యార్థిసంఘ సావనీరు అందించడం జరిగింది. అనంతరం ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకున్న మహిళా దినోత్సవంను పురస్కరించుకొని అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణశ్రీ, పాఠశాల ఉపాధ్యాయినులు చౌడవరపు సునీత,ఊటుకూరి రామరత్నం లను శాలువాలతో ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు చేతులమీదుగా ఘనంగా సత్కరించనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి




**సత్తుపల్లి మార్చి10(ప్రజా జ్యోతి)** స్థానిక సత్తుపల్లి యుటిఎఫ్ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వర రావుమహిళా విద్యకు పునాది వేసిన మహానీయురాలు, సామాజిక సంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్య హక్కుగా అందించాలనే లక్ష్యంతో పోరాడిన తొలి గురువుగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని,అణగారిన వర్గాలు, మహిళలు విద్యను పొందాలని ఆమె చేసిన కృషి అపారమైనది. సమాజంలో ఉన్న కుల వివక్ష, లింగ వివక్షకు వ్యతిరేకంగా ఆమె తన జీవితాన్ని అంకితం చేశారని,మహిళలకు విద్య అందించేందుకు పాఠశాలలు స్థాపించి సమానత్వం కోసం పోరాడారు.మహిళల సాధికారత, సమాన హక్కుల సాధనలో ఆమె ఆలోచనలు మార్గదర్శకంగా ఉంటాయి. యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, మహిళా సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు చెరుకు రత్నకుమారి, తన్నీరు కృష్ణవేణి, సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు, గాయం తిరుపతిరావు రామలింగేశ్వరావు, వెంకటేశ్వర రావు, కృష్ణార్జున అరవపల్లి జగన్మోహన్రావు గోపాలరావు, రావుల రాజబాబు, మల్లూరి చంద్రశేఖర్, జాజిరి జ్యోతి, కుమారి, నాగమణి, బండి వేలాద్రి కుమార్ స్వామి, చిరంజీవి, పులి కృష్ణయ్య, కృష్ణ ,వలి, వెంకటేశ్వరరావు బాల బుచ్చయ్య, కొత్త సత్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమం



**మధిర ప్రజా జ్యోతి** 2026 – 27 విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉజ్వలమైన భవిష్యత్తుకు ఆనందకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేయుటకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందే చేరాలని తమ యొక్క కోర్సు పూర్తయిన తర్వాత డిగ్రీ కోర్సులను ఎంచుకోవాలని తెలియజేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఇంటర్మీడియట్ విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష సెంటర్ల నందు కలిసి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి సూచనల మేరకు జరిగిన ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, దోస్త్ కోఆర్డినేటర్ డా. ఎస్ ఇందిర, అధ్యాపకులు పి. శ్రీనివాసరావు, డా. కె రామకృష్ణ, డా.వి. నాగరాజు,కే.వెంకటేష్, పి లక్ష్మీనారాయణ, షేక్ ఇమ్రాన్ కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు కళాశాలకు ఉన్న సౌకర్యాలు వివరిస్తూ విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు డిగ్రీలో చేరవలసిందిగా కోరడం జరిగింది మరియు కళాశాల నందు బీఏ, బీకాం,బీఎస్సీ జనరల్ మరియు కంప్యూటర్ కోర్సులు ఉన్నాయని తెలియజేశారు. వర్చువల్ ,డిజిటల్ తరగతి గదులు నైపుణ్యత కలిగిన అధ్యాపకులు, గ్రంథాలయం ఇతర వనరుల గురించి తెలియజేశారు